


# పెద్దలు

దేవుని ఘనమైన నామమునకు మహిమ కలుగును గాక !

పెద్దలు అన్న మాటను మనము చాల సార్లు వింటూ ఉంటాము. మన దైనందిన జీవితములో పెద్దల పాత్ర చాలానే వుంటుంది .మనము ఒక సామెతను చాలా సార్లు వింటున్నాము. అది ఏమనగా పెద్దల మాట సద్ది మూటా అని . మన ఇళ్లలోని యవ్వన స్త్రీలు ఎక్కడికైనా వెళ్ళేటప్పుడు పెద్దవారితోపాటు వెళ్లమంటాము కారణం పెద్దలు వారిని జాగ్రత్తగా చూసుకుంటారు అని .ఇది కుటుంబ పరముగా, అదేవిధముగా మన సంఘానికి ,సహవాసానికి పెద్దలు అవసరం అని వాక్యము వివరిస్తుంది . పెద్దల గురించి నిర్గమకాండం లో ప్రారంభమై ప్రకటన లో ముగుస్తుంది . పెద్దల విషయమై వాక్యము లోపలికి వెళితే ..............!

**మూలవాక్యము :** శతాధిపతి యేసునుగూర్చి విని, ఆయన వచ్చి తన దాసుని స్వస్థపరచవలెనని **ఆయనను వేడుకొనుటకు యూదుల పెద్దలను ఆయన యొద్దకు పంపెను.** వారు యేసునొద్దకు వచ్చినీవలన ఈ మేలు పొందుటకు అతడు యోగ్యుడు; అతడు మన జనులను ప్రేమించి మనకు సమాజమందిరము తానే కట్టించెనని **ఆయనతో చెప్పి మిక్కిలి బతిమాలు కొనిరి.**

**ఉద్దేశ్యము : యాజకుల తర్వాత సంఘ,సహవాస, విశ్వాసుల భాద్యత సరిగా నిర్వర్తించడానికి దేవుడు పెద్దలను ఏర్పాటు చేసాడు .**

**ప్రారంభము :** నిర్గమ 4: 29 తరువాత మోషే అహరోనులు వెళ్లి ఇశ్రాయేలీయుల పెద్దలనందరిని పోగుచేసి

నిర్గమ 24:1 మరియు ఆయన మోషేతో ఇట్లనెనునీవును, అహరోనును, నాదాబును, అబీహును, ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమందియు యెహోవా యొద్దకు ఎక్కి వచ్చి దూరమున సాగిలపడుడి.

తరువాత మోషే అహరోను నాదాబు అబీహు ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమందియు ఎక్కి పోయి ఇశ్రాయేలీయుల దేవుని చూచిరి. ఆయన పాద ములక్రింద నిగనిగలాడు నీలమయమైన వస్తువువంటిదియు ఆకాశ మండలపు తేజమువంటిదియు ఉండెను.

పై వచనములో గమనిస్తే 1) పెద్దలు దేవుని చూచిరి .

2) దేవుని సన్నిధిలో సాగిలపడిరి.

అనగా పెద్దలు దేవునిని చూచే వారిగా మరియు అయన సన్నిధిలో సాగిల పడే వారిగా వుండాలి .




సంఖ్యా 11: 25 యెహోవా మేఘములో దిగి అతనితో మాటలాడి అతని మీద వచ్చిన ఆత్మలో పాలు ఆ డెబ్బదిమంది పెద్దలమీద ఉంచెను; కావున ఆ ఆత్మ వారిమీద నిలిచినప్పుడు వారు ప్రవచించిరి గాని మరల ప్రవచింపలేదు.

**పెద్దలు పరిశుద్ధాత్మను పొందినవారిగా, ప్రవచించు వారిగా ఉండాలి.**

**పరిశుద్ధగ్రంథములో కనిపించే కొన్ని రకాల పెద్దలను గురించి ధ్యానము చేద్దాం :**

1. **ఊరి పెద్దలు :**
   - 1 Samuel(మొదటి సమూయేలు) 16:4 -సమూయేలు యెహోవా ఇచ్చిన సెలవుచొప్పున బేత్లెహేమునకు వెళ్లెను. ఆ ఊరి పెద్దలు అతని(సమూయేలు) రాకకు భయపడి-సమాధానముగా వచ్చుచున్నావా అని అడుగగా .
2. **పట్టణపు పెద్దలు :**
   - Titus(తీతుకు) 1:5 - నేను నీకాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, **ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే** నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని.
3. **దేశపు పెద్దలు :**
   - Proverbs(సామెతలు) 31:23 - **ఆమె పెనిమిటి దేశపు పెద్దలతోకూడ కూర్చుండును** గవినియొద్ద పేరుగొనినవాడై యుండును.
   - Joel(యోవేలు) 1:14 - ఉపవాసదినము ప్రతిష్ఠించుడి వ్రతదినము ఏర్పరచుడి. **యెహోవాను బతిమాలుకొనుటకై పెద్దలను** దేశములోని జనులందరిని మీదేవుడైన యెహోవా మందిరములో సమకూర్చుడి.
4. **ఇశ్రాయేలీయుల పెద్దలు :**
   - Exodus(నిర్గమకాండము) 24:1 -మరియు ఆయన మోషేతో ఇట్లనెనునీవును, అహరోనును, నాదాబును, అబీహును, ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమందియు యెహోవా యొద్దకు ఎక్కి వచ్చి దూరమున సాగిలపడుడి.
5. **యూదా పెద్దలు, బెన్యామీనీయుల పెద్దలు :**
   - Ezra(ఎజ్రా) 1:5- అప్పుడు యూదా పెద్దలును, బెన్యామీనీయుల పెద్దలును, యాజకులును లేవీయులును ఎవరెవరి మనస్సును దేవుడు ప్రేరేపించెనో వారందరు వారితో కూడుకొని వచ్చి యెరూషలేములో ఉండు యెహోవా మందిరమును కట్టుటకు ప్రయాణమైరి.




6. **సీయోను పెద్దలు :**

- Lamentations(విలాపవాక్యములు) 2:10 - **సీయోను కుమారి పెద్దలు మౌనులై నేల కూర్చుందురు** తలలమీద బుగ్గి పోసికొందురు గోనెపట్ట కట్టు కొందురు యెరూషలేము కన్యకలు నేలమట్టుకు తలవంచు కొందురు.

7. **యెరూషలేము పెద్దలు :**

- Matthew(మత్తయి సువార్త) 16:21 - అప్పటినుండి **తాను యెరూషలేమునకు వెళ్లి పెద్దలచేతను ప్రధాన యాజకులచేతను శాస్త్రులచేతను అనేక హింసలు పొంది**, చంపబడి, మూడవదినమున లేచుట అగత్యమని యేసు తన శిష్యులకు తెలియజేయ మొదలు పెట్టగా

8. **ఇరువదినలుగురు పెద్దలు :**

- Revelation(ప్రకటన గ్రంథము) 4:4 - సింహాసనముచుట్టు ఇరువది నాలుగు సింహాసనములుండెను, **ఈ సింహాసనములందు ఇరువదినలుగురు పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొని**, తమ తలలమీద సువర్ణ కిరీటములు పెట్టుకొన్నవారై కూర్చుండిరి.
- Psalms(కీర్తనల గ్రంథము) 107:32 - జన సమాజములో వారాయనను ఘనపరచుదురుగాక **పెద్దల సభలో ఆయనను కీర్తించుదురు గాక**
- Revelation(ప్రకటన గ్రంథము) 4:10,11 - **ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడై యుండువాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న వానికి నమస్కారము చేయుచు**

  ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; **దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి.**

9. **సంఘ పెద్దలు :**

- Acts(అపొస్తలుల కార్యములు) 14:23 - మరియు **ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి**, ఉపవాసముండి, ప్రార్థనచేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి.
- 1 Timothy(మొదటి తిమోతికి) 5:17 -17. **బాగుగా పాలనచేయు పెద్దలను**, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను.




- James(యాకోబు) 5:14,15 - **మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థనచేయవలెను.**

  విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణనొందును.

**పెద్దలకు ఉండవలసిన లక్షణాలు :**

**తీతుకు 1: 6-13 : ఎవరిని పెద్దలుగా నియమించాలో, వారు ఎటువంటి లక్షణాలు కలిగి ఉండాలో మనము చూద్దాము .**

**ఎవడైనను**

1. నిందారహితుడును,
2. ఏకపత్నీపురుషుడును,
3. దుర్వ్యాపారవిషయము నేరము మోపబడనివారై
4. అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలుగలవాడునై యున్న యెడల అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును.

ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివలె నిందారహితుడై యుండవలెను.

***అతడు***

1. స్వేచ్ఛాపరుడును,
2. ముక్కోపియు,
3. మద్యపానియు,
4. కొట్టువాడును,
5. దుర్లాభము అపేక్షించువాడును **కాక,**
6. అతిథిప్రియుడును,
7. సజ్జన ప్రియుడును స్వస్థబుద్ధిగలవాడును,
8. నీతిమంతుడును,

9. పవిత్రుడును,

10. ఆశానిగ్రహముగలవాడునై యుండి,

11. తాను హితబోధవిషయమై జనులను హెచ్చరించుటకును,

12. ఎదు రాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు,

13. ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై **యుండవలెను.**

## పెద్దల విషయంలో మనము ఎలా ప్రవర్తించాలి:

* 1 Peter(మొదటి పేతురు) 5:5- **""చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి;""** మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.
* Lamentations(విలాపవాక్యములు) 5:12 - చేతులు కట్టి అధిపతులను ఉరితీసిరి **వారేమాత్రమును పెద్దలను ఘనపరచలేదు.**
* Ezra(ఎజ్రా) 6:7 - దేవుని మందిరపు పని జరుగనిచ్చి, **వారి అధికారిని పెద్దలను దేవుని మందిరమును దాని స్థలమందు కట్టింప నియ్యుడి.**
* Psalms(కీర్తనల గ్రంథము) 115:13 - **పిన్నలనేమి పెద్దలనేమి తనయందు భయభక్తులు గల వారిని యెహోవా ఆశీర్వదించును**

## యేసు క్రీస్తు శ్రమలలో పెద్దల పాత్ర :

**మత్తయి 16:21 -** అప్పటినుండి తాను యెరూషలేమునకు **వెళ్లిపెద్దలచేతను ప్రధాన యాజకులచేతను శాస్త్రులచేతను అనేక హింసలు పొంది, చంపబడి**, మూడవదినమున లేచుట అగత్యమని యేసు తన శిష్యులతో చెప్పెను

**మత్తయి 27:1 -** ఉదయమైనప్పుడు ప్రధానయాజకులును, ప్రజల.. పెద్దలందరును యేసును చంపింపవలెనని ఆయనకు విరోధ ముగా ఆలోచనచేసి . ఆయనను బంధించి, తీసికొనిపోయి, అధిపతియైన పొంతిపిలాతునకు అప్పగించిరి. యేసుక్రీస్తుని చంపాలని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిన వారిగా పెద్దలను మనము గమనించవచ్చు

**మత్తయి 27:20 -** ప్రధానయాజకులును పెద్దలును, బరబ్బను విడిపించుమని అడుగుటకును, యేసును సంహరించుటకును జనసమూహములను ప్రేరేపించిరి. ఇక్కడ లేఖన భాగములో దోషికి(బరబ్బ ) శిక్ష తప్పించి నిర్దోషికి( యేసుక్రీస్తు ) శిక్ష పడటములో పెద్దలు ఎంత దుర్మార్గమునకు వడికట్టినారో ఇక్కడ చూడవచ్చు . పాపమునకు జనములను ప్రేరేపించినట్టుగా మనము పెద్దలను చూస్తున్నాము.

సంఘాన్ని , విశ్వాసులను , సహవాసాన్ని కాపాడవలసిన పెద్దలు చివరకు వారే సంఘాలను చీల్చే వారిగా, విశ్వాసులను పాడుచేసేవారిగా ప్రస్తుత కాలములో వుంటున్నారు . కొంతమంది పెద్దలు అయితే సేవకులు వారి మాట వినకపోతే సంఘమునుండి సేవకులను వెలివేసే స్థాయికి వచ్చారు అంటే అశ్చర్యపోనక్కరలేదు.

పెద్దలందరికీ ఒక మనవి దేవుడి దృష్టిలో మీరు చాల ఉన్నత స్థితిలో వున్నారని గమనించండి .మీ మీద సంఘభారమున్నదని గమనించండి . మీరందరు మీ సంఘాలను సహవాసాలను ఎత్తబడే సంఘములో భాగస్తులుగా చేస్తారని ఆశిస్తూ ,మీకొరకు ప్రార్థిస్తున్నాము........................ ఆమేన్